క్లుప్తంగా

జేపీ దర్గాలో సౌకర్యాలు కల్పించండి

కొత్తూరు: మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా దర్శనానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని మైనార్టీ నాయకుడు లతీఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో వక్ఫ్‌బోర్డు అధికారులను కోరారు. దర్గా ఆవరణలో తాగునీరు, టాయిలెట్స్ ఇతర సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులు భక్తుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాడిపశువులతో ఆర్థికాభివృద్ధి

పశువైద్యాధికారి దేవిరెడ్డి



పశువులకు టీకా వేస్తున్న డాక్టర్ దేవిరెడ్డి

మొయినాబాద్‌రూరల్: పాడి రైతులు పశువులను జాగ్రత్తగా పోషించుకున్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పశువైద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బాకారంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గేదెలకు, ఆవులకు టీకా వేసి మాట్లాడుతూ పాడి రైతులు వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ రవి, రైతులు, పశువైద్య అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు



అక్రమ నిర్మాణాలను తొలగించేస్తున్న అధికారులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్లలో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం గ్రామస్తులు సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో అధికారులు స్పందించారు. శుక్రవారం ఎంఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి పోలీసుల సహకారంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 130లోని ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిసి జేసీబీ సాయంతో తొలగించామన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరామర్శ

షాద్‌నగర్‌రూరల్: పట్టణానికి చెందిన కొమ్ము వెంకన్నబాబు కుమారుడు డాక్టర్ మహర్షి బలవన్మరణానికి పాల్పడిన నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మాజీ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యలుంటే పరిష్కరించుకోవాలి.. క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం సరి కాదన్నారు. డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబ సభ్యులు దుఃఖ సాగరంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ మహర్షి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన నర్సరీ షెడ్

మొయినాబాద్‌రూరల్: మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో నర్సరీ షెడ్డు ఈదురు గాలులు, భారీ వర్షానికి నేలకొరిగింది. దీంతో నర్సరీలోని మొక్కలు పాడయ్యాయి. సంబంధిత అధికారిని వివరణ కోరగా ఈ నర్సరీని ఇక్కడ నుంచి ఎన్నేపల్లికి తరలిస్తున్నామని చెప్పారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

కురుమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు

షాబాద్: బాధిత కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటుందని లక్ష్మరావుగూడ కురుమ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మరావుగూడ గ్రామంలో కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు కురుమ సంఘం తరుపున రూ.10వేల ఆర్థిక సాయం అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమ సంఘం సభ్యులకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుమార్, శ్రీశైలం, నర్సింలు, సంఘం నాయకులు తదితరులున్నారు.



షాద్‌నగర్: ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి



కేశంపేట: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి

షాద్‌నగర్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వైద్యాఆరోగ్య శాఖ అధ్వ ర్యంలో షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఫరూఖ్‌నగర్‌లోని పురవీధుల మీదుగా ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎడిస్ అనే ఆడ దోమ కాటుతో డెంగీ వస్తుందని అన్నారు. ఈ దోమలు చీకటి ఉండే ప్రాంతంలో, మంచినీటిలో వృద్ధి చెందుతాయన్నారు. ఈ దోమ పగటి పూట మాత్రమే కుడుతుందని దీంతో డెంగీ వస్తుందని అన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారికి అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం, తీవ్రమైన తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగిస్తుందని అన్నారు. ఒక్కోసారి ప్రాణాంతకంగా మారే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ లక్షణాలు కనిపించిన వారు వెంటనే సమీపంలో ఉండే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా దోమల నివారణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు డాక్టర్లు కార్తీక్, జగదీష్, సంధ్య, బిందు, ఉష, హెల్త్ సూపర్ వైజర్లు అమృత, శ్రీరామ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలి

కేశంపేట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిత అన్నారు. శుక్రవారం డెంగీ దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖిత మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో నీటిని నిల్వ ఉంచుకోవద్దని అన్నారు. డెంగీ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ నర్సింహారెడ్డి, పీహెచ్ఎన్ అంజిలమ్మ, సూపర్‌వైజర్ మేరీక్లేన్, సంధ్య, సుదీప్తి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవం.. వీరనాగమ్మ కల్యాణం



అమ్మవారి ఊరేగింపు

కేశంపేట: మండల కేంద్రంలోని వీరనాగమ్మ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారి ఊరేగింపు, గంగపూజ అనంతరం అమ్మవారి కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో శివాజీ, సత్యనారాయణ, నరేష్, జగన్, పాండు, రమేష్, మహేష్, నరేష్, శ్రీనివాస్, రాంచందర్, లక్ష్మణ్, మహేందర్, కిట్టు మల్లిఖార్జున్, పవన్, బాలాజీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించండి

షాబాద్: సర్దార్‌నగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. రైతులు తక్కువ ధర అమ్ముకుంటూ నష్టపోతున్నారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, చంద్రయ్య, నర్సింహులు, సత్యంగౌడ్, కృష్ణ, చంద్రకళ తదితరులున్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్: అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: వీధి కుక్కల నియంత్రణకు నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వీధి కుక్కల సమస్యలు పెరుగుతున్నందున జంతువుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నామన్నారు.

పార్కులో ఆట వస్తువుల ఏర్పాటుకు శంకుస్థాపన పట్టణ పరిధి ఆర్‌టీసీ కాలనీలో పార్కులో పిల్లలకు ఆడుకునేందుకు ఆట వస్తువుల ఏర్పాటు కోసం చేపట్టే పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.8లక్షల మున్సిపల్ నిధులతో పార్కులో ఆట వస్తువులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సునీత, నాయకులు చెన్నయ్య, తిరుపతిరెడ్డి, జమృత్‌ఖాన్, శాంతమ్మ, సుధీర్, బస్వం, ఇబ్రహీం, కృష్ణారెడ్డి, శ్రీశైలంగౌడ్, గంగిరెడ్డి, విష్ణుమూర్తి, జయప్రకాశ్, వర్షగౌడ్, సాయికృష్ణ, శేఖర్, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

షాద్‌నగర్‌రూరల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఆయన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లులేని నిరుపేదలకు పక్కా ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులందరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణం డబ్బుల కోసం ఏ అధికారి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, అధికారులే మీ వద్దకు వచ్చి బిల్లులు చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే వస్తాయని, ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతిఒక్కరూ ఇంటిని నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్‌లీఖాన్‌బాబర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చల్లాశ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డీసీ నాయక్, ఎంపీడీఓ బన్సీలాల్, నాయకులు శివశంకర్‌గౌడ్, ఎండీ.ఇబ్రహీం, ముబారక్‌అలీ, రాములుగౌడ్, రాజునాయక్, శ్రీనునాయక్, బాలునాయక్, సురేష్‌గౌడ్, జాంగారి రవి, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్

షాద్‌నగర్: ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని.. ఇలాంటి వాటిని మానుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబర్‌ఖాన్ మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులో రైతులు తీసుకొచ్చిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నియోజకవర్గం వ్యాప్తంగా 24,360 ధాన్యం బస్తాలను కొనుగోలు చేసిందని తెలిపారు. వర్షాలు కురిసే సరికే రైతులు తీసుకొచ్చి ధాన్యాన్ని కమీషన్ ఏజెంట్లు నిబంధనల ప్రకారం టెండర్లు వేసి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటుగా బోనస్‌కు కూడా చెల్లిస్తుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. బీజేపీ నేతలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేయెుద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరక్టర్లు కరుణాకర్, వెంకట్‌రెడ్డి, మల్లేష్, సురేష్‌గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: ఈర్లపల్లిలో అవగాహన కరపత్రాలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు



షాబాద్: మద్దూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శిరీష

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో లాభాలు

- వ్యవసాయ వర్సిటీ ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు
- రావులపల్లి, ఈర్లపల్లి గ్రామాల్లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

చేవెళ్ల: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించి రైతుల అధిక లాభాలు పొందాలని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వి.రమ్య, డాక్టర్ వి.కవితాకిరణ్, స్నేహలత, శాస్త్రవేత్త ఎం.ప్రమీల అన్నారు. మండల పరిధిలోని ఈర్లపల్లి, రావులపల్లి గ్రామాల్లో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయంలో సాగు పద్ధతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో జరిగే లాభాల గురించి వివరించారు. రైతులు పంటలలో యూరియా వాడకం తగ్గిస్తే భూసారం పెరుగుతుందని సూచించారు. రైతులు సరైన పద్ధతులు పాటించి దిగుబడులు పెంచుకోవటం ద్వారా లాభాలు ఆర్జించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాధికారి శంకర్ లాల్, ఏఈఓలు బాలకోటేశ్వర్, ప్రతిభ, లింగం, రాజేశ్, ఎం.అపూర్వ, కౌశల్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

షాబాద్: రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శిరీష, సతీశ్, శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మద్దూరు, తిమ్మారెడ్డిగూడ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం శాస్త్రవేతలు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు. అవసరం మేరకు మాత్రమే వాడుతూ, రసాయనాలు వినియోగం తగ్గించి, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రైతులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి సంబంధింత రశీదులు భద్రపర్చుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటించాలన్నారు. రైతులు, పత్తి, కుసుమ,కంది తదితర రైతులకు వివరించారు. గ్రామాల్లో రైతులు పండిస్తున్న ప్రధాన పంటల మార్కెటింగ్ గురించి వివరించారు. రైతు సమాఖ్య సంస్థలను స్థాపించాలని కోరుతూ అవసరమైన ఎరువులు ముఖ్యంగా యూరియా, పురుగు మందులు వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశం, పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మద్దూరు పాండు, మాజీ సర్పంచ్ మల్లేష్, శాస్త్రవేత్త డాక్టర్ అర్చన, విశ్వవిద్యాలయం రీసెర్చ్ స్కాలర్స్ అవనిజ, ఉమ, ఏఈఓలు రాజేశ్వరి, గీత, ప్రవీణ్‌కుమార్, స్నేహ, రైతులు, తదితరులున్నారు.

పంట మార్పిడితోనే అధిక దిగుబడులు

నందిగామ: పంటమార్పిడితో సాగు చేపడితే అధిక దిగుబడులు వచ్చేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుకుమార్ అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడలో మండల వ్యవసాయాధికారి వాణి ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాస్త్రవేత్త సుకుమార్ హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ.. రైతులు యూరియాను అవసరమైన మేరకే పంటలకు ఉపయోగించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు రసాయన ఎరువులను వాడటం తగ్గించాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పని సరిగా రశీదులు పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అగికల్చర్ కాలేజీ టీచింగ్ అసోసియేట్ డాక్టర్ స్నేహలత, ఏఈఓ రవి కుమార్, అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు మమత, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలి

మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్

మొయినాబాద్‌రూరల్: మున్సిపల్ పరిధిలోని రహదారులపై వర్షపు నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ పరిధిలో పర్యటించారు. హిమాయత్‌నగర్ చౌరస్తా, విద్యాజ్యోతి కళాశాల ఎదుట, గండిపేట చౌరస్తా సమీపంలోని మజీద్ పక్కన వర్షం నీరు భారీగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్–బీజాపూర్ రహదారి నిత్యం రద్దీగా ఉంటుందని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా వర్షం నీరు నిల్వ ఉండకుండా చూడాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. హిమాయత్‌నగర్ చౌరస్తాలో నిలిచిన నీటిని ఆయన దగ్గరుండి తొలగింపజేశారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, సుదర్శన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

హక్కుల సాధనకు ఏకం కావాలి



షాద్‌నగర్: నూతన కమిటీ సభ్యులకు నియమాక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్

షాద్‌నగర్: హక్కుల సాధనకు బీసీలంతా ఏకం కావాలని బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని బూర్గులలో శుక్రవారం బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో బీసీ నేతల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ హాజరై మాట్లాడుతూ... సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో బీసీలు వెనకబడే ఉన్నారన్నారు. బీసీల అభివృద్ధికి కృషి చేస్తామని చెబుతున్న ప్రభుత్వాలు ఆదిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగానే ఉన్నారని అన్నారు. బీసీలు తమ హక్కులు సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బీసీ సేన పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బీసీ సేన గ్రామ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మాధవి, ఉపాధ్యక్షురాలిగా పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శిగా జంగమ్మ, కార్యదర్శిగా పోతురాజు నరసమ్మ, సహాయ కార్యదర్శిగా అనిత, కోశాధికారిగా సత్యమ్మ, గౌరవ అధ్యక్షురాలిగా రాములమ్మలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, శివ, చంద్రశేఖర్, మేకల వెంకటేష్, నరేష్, బాస వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, అనంతచారి పాల్గొన్నారు.

మండల ఉపాధ్యక్షురాలిగా స్రవంతిరాజ్

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని జాతీయ బీసీసేన కార్యాలయంలో మండల బీసీ సేన మహిళా అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో శుక్రవారం బీసీసేన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జాతీయ బీసీసేన జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి హాజరయ్యారు. మండల పరిధిలోని రంగంపల్లి గ్రామానికి చెందిన స్రవంతిరాజ్‌ను మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన స్రవంతిరాజ్‌కు బీసీసేన నాయకులు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీసేన నాయకులు సదర్ శ్రీను, చంద్రశేఖర్, శివ, చంద్రశేఖరప్ప, వెంకటేష్, నరేష్, జయ, భాగ్యలక్ష్మి, అనంతచారి తదితరులు పాల్గొన్నారు.

ముష్టిపల్లి అధ్యక్షురాలిగా నర్సమ్మ

కొందుర్గు: రాజకీయాలకతీతంగా బీసీలంతా ఏకం కావాలని బీసీ సేన నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి సూచించారు. శుక్రవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం ముష్టిపల్లి గ్రామంలో బీసీ సేన మండల అధ్యక్షురాలు ప్యాట జయ ఆధ్వర్యంలో మండల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బీసీ సేన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా నర్సమ్మ, ఉపాధ్యక్షురాలిగా అరుణ, ప్రధాన కార్యదర్శిగా పుష్పమ్మ, కార్యదర్శిగా సత్యమ్మ నియమితులయ్యారు.

ప్రజల మనిషి యాదయ్య



పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు

ప్రజల మనిషి యాదయ్య



వేంకటేశ్వర ఆలయంలో శుభాకాంక్షలు తెలుపుతున్న సాయికుమార్ తదితరులు

చేవెళ్ల: చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కేజీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఆయన ప్రధాన ఆలయాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహనీయులు విగ్రహాలకు పూల మాలలు వేసి వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేకు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తున్న ప్రజా మనిషి యాదయ్య అన్నారు. ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. యూత్ కాంగ్రెస్ నాయకుడు తాళ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విఘ్నేశ్‌గౌడ్, రాంరెడ్డి, లక్ష్మణ్, జాహంగీర్‌లు చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శుభాకాంక్షలు తెలిపి బంగారు ఉంగరం బహూకరించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కేక్‌లు కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు.